Eenadu_30 March 2018



# హార్టీసీ

## స్థలాలు, బస్‌స్టేషన్లలో స్టాళ్లు ఖాళీ

ఈనాడు–హైదరాబాద్: నష్టాల్లో ఉన్న ఆర్టీసీ తన కున్న ఆదాయ మార్గాల్ని కూడా పూర్తిస్థాయిలో విని యోగించుకోలేకపోతోందనీ, స్థలాలు, బస్టాండ్లలో స్టాళ్లను అద్దెకు ఇవ్వకుండా ఖాళీగా ఉంచుతుండటంతో రూ.కోట్ల రాబడిని కోల్పోతుందని 'కాగ్' ఆక్షేపించింది. టీఎస్ఆర్టీసీకి తెలంగాణలో 358 బస్‌స్టేషన్లుండగా.. 33 బస్‌స్టేషన్ల ఆడిట్‌ను కాగ్ సమీక్షించింది. వీటిలో 1,039 స్టాళ్లలో 149 ఖాళీగా ఉన్నాయనీ, ఫలితంగా రూ. 3.95 కోట్ల రాబడిని కోల్పోయినట్లు తేల్చింది. ఆర్టీసీ కార్పొరేట్ కార్యాలయం స్టాళ్ల ఖాళీలు, భర్తీపై సమీక్షించడం లేదని తప్పుబట్టింది.

- సేవాపన్ను వసూలుపై ఉత్తర్వుల జారీని రెండేళ్లు ఆలస్యం చేయడంతో లైసెన్సుదారులకు బదులుగా సొంత నిధుల నుంచి ఆర్టీసీ రూ. 5.96 కోట్ల పన్ను కట్టాల్సి వచ్చింది.
- కూకట్‌పల్లి ప్రయాణికుల కేంద్రం(సీపీసీ)లో వాణిజ్య స్థలం ఖాళీగా ఉండటం వల్ల రూ. 0.35 కోట్ల నష్టం జరిగింది. కోఠి సీపీసీలో రూ. 0.82 కోట్ల ఆదాయాన్ని ఆర్టీసీ కోల్పోయింది.
- ప్రైవేటు బస్సు యజమానులు, ప్రకటన గుత్తేదారులకు ఒప్పంద నిబంధనల్ని అమలు చేయకపోవడంతో రూ. 2.62 కోట్లు వసూలు చేయలేకపోయింది.
- నగర ఆర్డినరీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల భద్రత కోసం రూ. 3.43 కోట్ల వ్యయంతో పక్కకు జరిపే తలుపులను ఆర్టీసీ బిగించింది. 834 బస్సుల్లో రూ. 1.39 కోట్ల విలువైన జాలీల ఏర్పాటు జరగలేదు.

# నష్టాల షాక్



ఈనాడు, హైదరాబాద్: విద్యుత్తు సరఫరా నియంత్రణలో విఫలమవడం, ఆర్థిక నిర్వహణలో లోపాలు, పథకాల అమలులో వెనుక బాటుతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు విద్యుత్తు సరఫరాసంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్)పై ఆర్థిక భారం పడిందని కాగ్ పేర్కొంది.

- 2014- 15లో రాష్ట్ర అవతరణ తర్వాత మిగిలిన కాలానికి ఏఆర్ఆర్‌ను సమర్పించలేదు. దీంతో ఆ నష్టం 2014-15 నాటికి రూ. 1170.74 కోట్లకు పెరిగింది. 2015-16, 2016-17లో ఏఆర్ఆర్ సమర్పించడంలో జాప్యంతో రూ. 323.89 కోట్లఆదాయాన్ని కోల్పోయింది.
- సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు 2012-17 మధ్య కాలంలో రూ. 5,843.43 కోట్ల వ్యయానికి రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ సంస్థ ఆమోదం తెలిపింది. దానికి భిన్నంగా సంస్థ రూ. 6,632.62 కోట్లు వ్యయం చేసింది. దీంతో సంస్థపై రూ. 789.19 కోట్లు భారం పడింది.
- విద్యుత్తు సంస్థ ఆర్థిక నిర్వహణ మెరుగుపడినా పేరుకుపోయిన నష్టాలు వెంటాడుతున్నాయి. 2017 మార్చి నాటికి పేరుకుపోయిన నష్టం రూ. 15,325.22 కోట్లు. సంస్థ నికర విలువ (రూ. 11,696.38 కోట్లు) కంటే ఇది ఎక్కువ కావడం ఆందోళనకరం.
- 2012- 17 మధ్య కాలంలో నష్టాలు తగ్గినట్లు సంస్థ నివేదించినప్పటికీ రూ. 1,306.76 కోట్ల అధిక నష్టాన్ని సంస్థ భరించాల్సి వచ్చినట్లు గుర్తించారు.
- వ్యవసాయానికి 9గంటల విద్యుత్తు సరఫరాకు సిద్ధమయ్యేందుకు రూ. 585.91 కోట్లను సంస్థ సొంత నిధుల నుంచి సమీకరించుకోవాల్సి వచ్చింది. ఈ మొత్తానికి రూ. 26.50 కోట్లు వడ్డీ కూడా చెల్లించింది.
- ఎస్ఈఆర్సీ పరిమితుల కన్నా అధిక స్వల్పకాలిక విద్యుత్తును, గరిష్ఠ సీలింగ్ పరిమితి కన్నా అధిక ధరలకు సంస్థ కొనడంతో 2012-17 మధ్యకాలంలో రూ. 5,820 కోట్లు అధికంగా ఖర్చు పెట్టారు. 2012-13లో రూ. 439 కోట్లు, 2015-16లో రూ. 5230 కోట్లు, 2016-17లో రూ. 151 కోట్లు అదనంగా వ్యయం చేశారు.

## సర్కారు బకాయిలే ఎక్కువ

**విద్యుత్తు సంస్థకు బకాయిలు రూ.3,645.56 కోట్లు.**
**ప్రభుత్వ కార్యాలయాలు,**
**స్థానిక సంస్థలవి రూ.2123.72 కోట్లు**
**గృహవినియోగదారులవి రూ.1,830 కోట్లు**
**హెచ్‌టీ వినియోగదారులవి రూ.1,815.51 కోట్లు**